మారుతీనగర్ : గోదారంగనాథుల కల్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు


కోరుట్ల: పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

ఘనంగా గోదారంగనాథుల కల్యాణం

మారుతీనగర్/ కోరుట్ల/ మల్లాపూర్/ సారంగాపూర్/పెగడపల్లి / రాయికల్, జనవరి 14: మెట్‌పల్లి పట్టణంలోని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల నివాసంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వేదపండితులు నర్సింహమూర్తి, రమాకాంతాచారి ఆధ్వర్యంలో గోదారంగనాథుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికాసతరంగిణి సభ్యులు శ్రీమన్నారణ పారాయ ణం, సంకీర్తనలు ఆలపించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదారంగనాథుల కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అర్చకుడు భీర్నం ది నర్సింహాచారి వైదిక నిర్వహణలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి కల్యాణం జరిపించారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన, కాంగ్రెస్ రాష్ట్ర నేత జువ్వాడి కృష్ణారావు కార్యక్రమానికి హాజరయ్యారు. వేంకటేశ్వర

కొండగట్టులో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పురోహితుడు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణాన్ని కనుల పండువగా జరిపారు. ఇక్కడ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలోని జగన్నాథ స్వామి ఆలయంలో అర్చకుడు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో గోదాదేవీ కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై గోదాదేవీ, జగన్నాథ స్వామి ఉత్సవమూర్తులను ఉంచి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకునారు. పెగడపల్లి మం డలకేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవవిగ్రహాలను ఆలయ మండపంలో ప్రతిష్ఠించి, వేద మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణ వేడుకలను నిర్వహించారు. బోయినపల్లి లక్ష్మణ్‌రావు-రాణి దంపతులు భక్తులకు అన్నదానం చేయగా, లలిత పారాయణం బృందం ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. ఇక్కడ ఆయా ఆలయాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలను ఆలయంలోకి తీసుకువస్తున్న అనువంశీక అర్చకులు, అధికారులు

కొండగట్టు అంజన్న ఆలయంలో..

మల్యాల, జనవరి 14: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదారంగనాథుల కల్యాణాన్ని ఆలయ అధికారులు, అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను తీసుకువచ్చారు. అనంతరం ప్రధాన ఆలయంలో నుంచి ఉత్సవమూర్తులను మేళతాళాల మధ్య ప్రాకార మండపంలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి గోదారంగనాథుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం మూలవిరాట్ శ్రీ ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్, ఫౌండర్‌ట్రస్టీ మారుతీస్వామి, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాస్‌శర్మ, ఇన్‌స్పెక్టర్లు జెమిని శ్రీనివాస్, సంపత్, ఆలయ స్థానాచార్యుడు కపీంధర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రంగయ్య, జితేంద్రప్రసాద్, ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, అర్చకులు శ్రీకాంత్, జితేందర్, అరుణ్, అభిలాశ్, పాలకమండలి సభ్యులు పుల్కం నర్సయ్య, కొంక నర్సయ్య, అనువంశీక అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

గోదారంగానాథుల కల్యాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు.

మల్లాపూర్‌లో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

పెగడపల్లి : రాజన్న ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కోరుట్లలో వెంకన్న కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఇసుక దందాపై ఉక్కుపాదం

- నెల వ్యవధిలో 42 ట్రాక్టర్ల పట్టివేత
- కేసులతో అక్రమార్కులకు వణుకు

మెట్‌పల్లి: ఠాణా ఆవరణలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

మెట్‌పల్లి, జనవరి 14: కొంత కాలంగా ఇసుక అక్రమార్కులకు అడ్డూ అదుపులేకుండా పోయింది. వాగులు, వంకలు, చెరువులు, కుంటలను విడిచిపెట్టడం లేదు. ఎక్కడ ఇసుక దొరికితే అక్కడ తోడేళ్లలా ఇసుకను తవ్వి పట్టణాలకు చేరవేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ.4 వేలు వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెట్‌పల్లి పోలీసులు ఇసుక అక్రమ దందాపై ఉక్కుపాదం మోపుతున్నారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లపై కొరఢా ఝుళిపిస్తున్నారు. గడిచిన నెల వ్యవధిలో ఒక్క మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 42 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లకు జరిమానా విధించేందుకు తహసీల్దార్‌కు అప్పగించడంతో పాటు కేసు నమోదు చేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్‌కు తహసీల్ కార్యాలయంలో జరిమానా చెల్లించడంతో పాటు కోర్టు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి సదరు పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ నిర్వాహకుడిని ఏర్పడుతుంది. ఇసుక అక్రమ దందాపై పోలీసుల చర్యలతో ఇసుక అక్రమార్కుల్లో వణుకు పుడుతోంది. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, మెట్‌పల్లి సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ల పరిధిలో గడిచిన నెల వ్యవధిలో దాదాపు 60కు పైగా ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

నర్సన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు

ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జనవరి 14: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన దేవాలయాలు, అనుబంధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచన మండపంలో ఆలయ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

అయోధ్యకు రాయికల్ యువకుల సైకిల్ యాత్ర

సైకిల్‌పై వెళ్తున్న యువకులు

రాయికల్, జనవరి 14: పట్టణానికి చెందిన గుండేటి మాధవ్, నల్లూరి వరుణ్ ఆదివారం అయోధ్యకు సైకిల్‌యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, రాకేశ్ నాయక్, శ్రీరామ తీర్థ క్షేత్ర సమితి బాధ్యులు తురగ రాజారెడ్డి, కాయితి గంగాధర్, వేల్పుల స్వామి యాదవ్, దొంగ జితేందర్‌రెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, బొడుగం మోహన్ రెడ్డి, గాజెంగి అశోక్, కుర్మా మల్లారెడ్డి, తోపారపు రవీందర్, గన్నవరం గంగాధర్, వాసం జలంధర్, మామిడాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఆర్థికసాయం

కొడిమ్యాల, జనవరి 14: నమిలకొండ గ్రామానికి చెందిన శాతరాజి జస్వీ జాతీయ షార్ట్‌పుట్ పోటీల్లో ప్రతిభ చూపింది. ఈ నేపథ్యంలో జస్వీకి సాయం చేసి ప్రోత్సహించాలని స్థానిక నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరారు. దీంతో ఎమ్మెల్యే తక్షణ సహాయం కింద ఆదివారం నమిలకొండ గ్రామంలో రూ. 5,116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

లీగల్ అడ్వైజర్‌గా కస్తూరి రమేశ్

కోరుట్ల, జనవరి 14: కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్‌గా న్యాయవాది కస్తూరి రమేశ్‌ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో రమేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుమల గంగాధర్, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, సంగ లింగం, రియాజ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు

సారంగాపూర్, జనవరి 14: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సారంగాపూర్ గ్రామానికి చెందిన చేకూట శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ పోటీలను నిర్వహించారు. పోటీలను గ్రామ సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలూరి గంగారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు

సారంగాపూర్, జనవరి 14: బట్టపల్లి, పోతారం గ్రామాల్లో ఎక్కడైన పదిలేకరాల్లో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు స్థల సేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను కోరినట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అత్యుత్తమ బోధన అందించే విధంగా ఏర్పాటు అవుతున్న స్కూళ్ల ఏర్పాటుకు ప్రతి మండలంలో 10 ఎకరాల స్థల సేకరణ చేస్తున్నట్లు చెప్పారు. పోతారం, బట్టపల్లి గ్రామాల్లో అనుమైన స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెగడపల్లి, జనవరి 14: నందగిరి గ్రామ మాజీ సర్పంచ్ శంకరయ్య తల్లి ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణగౌడ్ ఆదివారం పరామర్శించారు. ఆమె మృతికి కారణాలు అడిగి తెలుసుకొని, మృతిపై సంతాపం వ్యక్తం చూస్తూ, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తోట మోహన్‌రెడ్డి, విండో మాజీ చైర్మన్ పటేల్ దేవెందర్‌రెడ్డి, నాయకులు బూస అంజయ్యయాదవ్, ద్యావ వెంకటరెడ్డి, విండో సీఈవో సంకిటి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

22న దీపాలు వెలిగించాలి

రాయికల్, జనవరి 14: ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ పురస్కరించుకొని ప్రజలు ప్రతీ ఇంట్లో ఐదు దీపాలు వెలిగించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ బుర్ర లోకేశ్, రాయికల్ ఖండ శారీరక్ ప్రముఖ్ కల్లెడ భీమరాజు తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో ఆదివారం రాయికల్, రామాజీపేట, అల్లీపూర్ గ్రామాల్లో సంక్రాతి సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

కార్ మెకానిక్‌లో ఉచిత శిక్షణ

పెగడపల్లి, జనవరి 14: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రథమ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కార్ మెకానిక్ శిక్షణ నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ సభ్యుడు సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9959796079 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మోదీ పాలనలో దేశం ఆర్థిక తిరోగమనం

తన వాహనానికి జోడో యాత్ర స్టిక్కర్‌ను అతికిస్తున్న జీవన్ రెడ్డి

- రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్ర స్టిక్కర్ ఆవిష్కరణ
- వాహనానికి అతికించిన జగిత్యాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల, జనవరి 13: మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ తిరగోమనం చెందుతున్నదని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్ర స్టిక్కర్ ఆవిష్కరించి తన సొంత వాహనానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మోడీ ప్రధాని అయిన తర్వాత దేశం ఆర్థికంగా తిరోగమనం చెందిందని, ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి రూ.15 కూడా జమ చేయలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం మోదీ విధానాలే అని దుయ్యబట్టారు. దశాబ్దం క్రితం పెట్రోల్, డీజిల్ క్రూడాయిల్ బ్యారెల్ ధర.105 డాలర్లు ఉన్నప్పుడు లీటర్ డీజిల్‌కు రూ.55, పెట్రోల్ రు.70 ఉందని, నేడు బ్యారెల్ క్రూడాయిల్ ధర రూ.80 డాలర్లు ఉంటే డీజిల్ ధర రూ.100 పెట్రోల్ రూ.110 ఉందన్నారు. సిలిండర్ ధర రూ.400 నుంచి రూ.1200 కు పెంచి, సామాన్యుడిపై భారం మోపుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి

జగిత్యాల, జనవరి 14: సమస్యలు పరిష్కరించాలని సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర సమగ్ర శిక్ష అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీని కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 13 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేసే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇందుకు జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనుమల్ల శ్రీనివాస్, బాధ్యులు బర్ల నారాయణ, కుడుకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు

జగిత్యాల రూరల్, జనవరి 14: కన్నాపూర్‌లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయానికి ప్రహరీ, బోర్‌వెల్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరిగిరి తిరుపతి, గౌడ సంఘ నాయకులు మేరుగు గంగాధర్, నాయకులు సతీశ్, రామచంద్రం, మల్లయ్య పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

కొడిమ్యాల, జనవరి 14: నమిలకొండ గ్రామంలో పోలీస్ ఉద్యోగులు సీనియర్ వాలీబాల్ క్రీడాకారుల స్మారకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల అనిత, ఎంపీటీసీ మల్యాల సుజాత, ఉప సర్పంచ్ ఇరుమల్ల శ్రీనువాస్, మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు విక్కుర్తి నాగరాజు, నరేశ్, శోభన్ తదితరులున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో చెప్పల దుకాణం దగ్ధం

- మంటలను అదుపులోకి తీసుకువచ్చిన ఫైర్ సిబ్బంది
- రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం

మల్యాల, జనవరి 14: ముత్యంపేట గ్రామానికి అనుబంధంగా ఉన్న కొండగట్టు దిగువన గల ఓ చెప్పుల దుకాణంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పూడూర్ గ్రామానికి శంకరయ్యకు కొండగట్టు దిగువన చెప్పుల దుకాణం ఉంది. ఉదయం 10 గంటల సమయంలో విద్యుత్ తీగల వల్ల మంటలు చెలరేగి షాపులోని సామగ్రి అగ్నికి దహనమైంది. గమనించిన స్థానికులు మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో జగిత్యాల ఫైర్‌స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వండంతో ఫైర్ ఇంజిన్‌తో మంటలను ఆర్పివేశారు. షార్ట్ సర్క్యూట్‌తో దుకాణా యజమాని శంకరయ్యకు సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం కలిగిందని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

కొండగట్టు దిగువన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన చెప్పల దుకాణం

దీప్తి ఆత్మహత్య పై విచారణ జరిపించాలి

జగిత్యాల రూరల్, జనవరి 14: గిరిజన విద్యార్థిని రాథోడ్ దీప్తి అనుమానాస్పద మృతిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం టీజీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, దోషులు ఎవరైనా ఉపేక్షించకుండా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మహత్యపై పూర్తి విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పరామర్శ

మెట్‌పల్లి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, జనవరి 14: దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు శశివర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి ఆదివారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పూలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పండుగపూట విషాధం

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మేడిపల్లి, జనవరి 14: మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారిపై అతి వేగంగా కారు బైక్‌ను ఢీకొట్టంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాచారం గ్రామానికి చెందిన కొప్పెర మోహన్‌రెడ్డి (54) తన బైక్‌పై మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్‌లోకి వెళ్తున్నాడు. జగిత్యాల నుంచి కోరుట్ల వైపు వెళ్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న మోహన్‌రెడ్డికి తీవ్రగాయాలై మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మోహన్‌రెడ్డి భార్య కొప్పెర లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు. కాగా పండుగ పూట కాచారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

హామీలు దశల వారీగా అమలు చేస్తాం

- గంభీర్‌పూర్, బొమ్మెన గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీ
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, జనవరి 14 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశల వారీగా అమలు చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, బొమ్మెన గ్రామాల్లో ఆదివారం కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి వచ్చిన ఆది శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కలికోట సూరమ్మ రిజర్వాయర్, కొచ్చెరువు, తాండ్రియాల, గంభీర్‌పూర్ బ్రిడ్జి తదితర పనులను దశల వారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బొమ్మెన గ్రామానికి చెందిన రొక్కం అమృత ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజు, జువ్వాజి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజా తగిలి ఒకరికి గాయాలు

కోరుట్ల, జనవరి 14: పట్టణంలోని అల్లమయ్య గుట్ట సమీపంలో చైనా మాంజా దారం గొంతుకు తగిలి ఒకరికి గాయాలైన సంఘటన ఆదివారం జరిగింది. మెట్‌పల్లిలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన శంకర్ మెట్‌పల్లి నుంచి కోరుట్లలోని అల్లమయ్య గుట్ట కాలనీకి తన బైక్‌పై వెళ్తుండగా చైనా మంజా దారం గొంతుపై తగిలి గాయమైంది. తృటిలో ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా భోగి

కోరుట్ల, జనవరి 14: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సంక్రాతి పండుగను పురస్కరించుకుని భోగి మంటలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పైడివల్లి నర్సయ్య, భక్త మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేములకుర్తిలో సంక్రాంతి సంబురాలు

ఇబ్రహీంపట్నం, జనవరి 14: వేములకుర్తి గ్రామంలో ఆదివారం సంక్రాంతి క్రికెట్ సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేములకుర్తి ఎంపీటీసీ దేశెట్టి మమత-రాజరెడ్డి టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ప్రతిభ చూపిన జట్టుకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కోర్టు పీడీ గుడ్ల రామకృష్ణ, యామాపూర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజారెడ్డి, పెంట లింబాద్రి, నాంపెల్లి వెంకటాద్రి, రాధారపు దేవదాస్ టోర్నీ నిర్వాహకులు ఆరె నరేందర్, పట్నం నవీన్, అన్నారపు శ్రీకాంత్, కల్లెడ నరేందర్ పాల్గొన్నారు.